మేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 28 | జూలై | 2024 | పేజీలు : 10


## డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి
వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




2 లో



# నిండుకుండలా జలాశయాలు

2 లో

వీడని వాన, హోరెత్తిన వాగులు.. జనజీవనం అస్తవ్యస్తం



## కార్మికులకు మెరుగైన సౌకర్యాలకు చర్యలు
జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

2 లో



## ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

2 లో



## పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదు



బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

విధి నిర్వహణలో అలసత్వం వహించినందుకు ఇద్దరు ఎస్ఐలు ఇద్దరు జవాన్‌లకు షోకాజ్ నోటీసులు

5 లో



# కార్మికులకు మెరుగైన సౌకర్యాలకు చర్యలు

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు, సూర్యప్రతినిధి జులై 27 (మేజర్ న్యూస్): ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలములో పనిచేస్తున్న కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం ములుగు మండలం బండారుపల్లి గ్రామంలో గల ఎఆర్ ఇటుక బట్టిని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా సహాయ కార్మిక అధికారి వి.వినోదతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటుక బట్టిలో పనిచేస్తున్న ఒడిసా, చత్తీస్ ఘడ్ కు చెందిన 8 మంది కార్మికలను వారి యొక్క సమస్యలు, వేతనము వివరములు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గల ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలములో పనిచేస్తున్న కార్మికులకు పనిప్రదేశంల లో మెరుగైన సౌకర్యాలు, కార్మికుల యొక్క పిల్లల సంరక్షణకు వసతి ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సహాయ కార్మిక అధికారిని ఆదేశించారు. నిర్మాణ రంగం సంబందించిన కార్మిక సంఘాల నాయకులతో వచ్చే వారం సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

# నిండుకుండలా జలాశయాలు

వెంకటాపురం నూగూరు జులై 27 సూర్య మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పల్లెలు, గ్రామాలు తడిసి ముద్దవుతున్నాయి. చెరువులు, వాగుల్లోకి నీరు చేరి అలుగు పారుతున్నాయి. వరద ఉద్ధృతికి కొన్ని గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరుసగా నాలుగు రోజుల నుంచి ముసురు పడుతుండటంతో ప్రజలు ఇండ్లకే పరిమిత మయ్యారు. మండలంలో కురుస్తున్న భారీ వర్షానికి వీధులన్నీ జలమయమ య్యాయి. నీటిమట్టం గరిష్ఠస్థాయికి చేరడంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారులు, కాలనీ రోడ్లు నదులుగా మారాయి.గత మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో పాలెం ప్రాజెక్టుల వద్ద జలకళ కనిపిస్తోంది. గోదావరి, వాగులుప్రవహిస్తున్నా యి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద పోటె త్తింది. ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా భద్రాచలం వద్దకు గోదావరి నుంచి 52 అడుగులకునీరు వచ్చి చేరింది. వర్షానికి తోడు గోదావరి వరద ఎగపోటు కారణంగా వెంకటాపురం మండలంలోని బల్లకట్టు, కంకలవాగు, జిన్నెలవాగు, పూసువాగు, పెంకవాగులు ప్రమాదకరంగా మారాయి. పలు గ్రామాలకు ప్రవాహాలు అడ్డుగా ఉన్నాయి.ఛత్తీస్గఢ్ సరిహద్దులో రాకపోకలు బంద్ ఛత్తీస్గఢ్ సరిహద్దులో వరద నీటిలో రాకపోకలు బంద్ అయ్యాయి. గోదావరి వరదపోటుతో రహదారులపై వరదనీరు చేరింది. పేరూరు-చంద్రుపట్ల గ్రామాల మధ్యనున్న రహదారిని మరిమాగువాగు ముంచెత్తింది. వంతెనపై వరదనీరు చేరడంతో టేకులగూడెం, పెదగంగారం, చంద్రుపట్ల,





కృష్ణాపురం గ్రామాలకు పేరూరుతో సంబంధాలు తెగిపోయాయి. ఏడ్జర్లపల్లి-బొమ్మనపల్లి గ్రామాల మధ్య ఒర్రెలో వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.అటవీ గ్రామాలను చుట్టుముట్టిన వాగులు ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అటవీ గ్రామాలను వాగులు చుట్టుముట్టాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు చత్తీస్గఢ్లో పడుతున్న వానలతో మారుమూలగా ఉన్న కొండ వాగులు విరుచుకుపడు తున్నాయి. కలిపాక వాగు, పెదవాగు, పూస వాగు, పెంక వాగుల ప్రవాహంతో మండలంలోని భోదాపురం పంచాయతీ పరిధికి చెందిన సీతారాంపురం, ముత్తారం, తిప్పాపురం పంచాయతీకి చెందిన కొత్త గుంపు, తిప్పాపురం, కలిపాక, పెంక వాగు, గిరిజన గ్రామాలు బాహ్య ప్రపంచానికి దూరమయ్యాయి. మండలంలో కుండపోతగా వర్షం కురుస్తుంది.భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. నగర పరిస్థితులను పర్యవేక్షణ బృందాలను అడిగి తెలుసుకున్నారు. గోదావరి భారీ వరద దృష్ట్యా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. నీటిని దిగువకు విడుదల చేస్తున్న దృష్ట్యా లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలన్నారు. మరో 2, 3 రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంది.. అన్ని స్థాయుల అధికారులు అప్రమత్తంగా ఉండాలి పేర్కొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఖానాపూర్, జూలై 27, మేజర్ న్యూస్: ఇందిరా మహిళ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం ఖానాపూర్ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వగృహ ఫుడ్స్, మెడికల్ షాప్ లను కలెక్టర్ పరిశీలించి వారు చేస్తున్న వ్యాపారం, క్రయ విక్రయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వ్యాపారం ప్రారంభించే ముందు తమ వద్ద ఉత్పత్తి అయ్యే వస్తువుల మార్కెటింగ్ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా నర్సంపేట లోని అశోక్ నగర్ సైనిక సంక్షేమ పాఠశాలలో నాటిన మొక్కలను కలెక్టర్ పరిశీలించి, నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేయడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా సైనిక్ స్కూల్లో విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. విద్యార్థులకు సీఆర్పీ పై అవగాహన ఉండాలని, శిక్షణ నిమిత్తం పంపాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని శిక్షకులను



చరవాణిలో ఆదేశించారు. కలెక్టర్ వెంట డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, సైనిక సంక్షేమ పాఠశాల, కళాశాల సంచాలకులు శ్రీనివాస్, అదనపు డిఆర్డిఓ రేణుక ఎంపీడీవో ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 27, మేజర్ న్యూస్: డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై అధికారులు, సిబ్బంది వేగంగా స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బ్లూకోలట్స్ , పెట్రో కార్ పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమావేశమయ్యారు. సమావేశంలో ముందుగా బ్లూకోలట్స్ , పెట్రోకార్ పోలీస్ సిబ్బంది ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులు తీరుతెన్నులపై అధికారులు వివరించడంతో పాటు ఫిర్యాదుదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకు గాను తీసుకోవాల్సిన ముందుస్తు చర్యలపై అధికారులు సిబ్బంది కి సూచించారు. అనంతరం డయల్ 100 ఫిర్యాదులతో పాటు పెట్రోకార్ విధులు నిర్వహించే సమయంలో క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను సిబ్బంది అధికారుల దృష్టికి తీసువెళ్ళారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బ్లూకోలట్స్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఫిర్యాదులు వచ్చిన వెంటనే నిర్దేశించిన సమయాల్లో గ్రామీణా, పట్టణ ప్రాంతాల్లో డయల్ 100 ఫిర్యాదులపై స్పందించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది కేవలం పెట్రోలింగ్ విధులే కాకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు సంబంధించి ముందస్తూ సమాచారాన్ని సేకరించాలని, కేడీలను, రౌడీ షీటర్లను నిరంతరం తనిఖీ చేయాలని తెలిపారు. ముఖ్యంగా పెట్రోకార్, బ్లూకోలట్స్ సిబ్బంది కొన్ని సందర్భాల్లో సమయస్పూర్తి విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలతో సున్నితంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు కీర్తీ ప్రతిష్టలు తీసుకరావాలని,నిజాయితీతో విధులు నిర్వహిస్తూ, ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. సమావేశంలో అదనపు డిసిపి రవి, ఏసిపిలు తిరుమల్, నందిరాం నాయక్,నర్సయ్య, భీంశర్మ, పార్థసారధి, జనార్ధన్ రెడ్డితో పాటు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు వివిధ ఠాణాలకు చెందిన ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవును ఇది బస్టాండేనా...!



**ప్రయాణం ప్రయాస....**

**-పాతదానికి నూతన వైభవం**

**-బస్సులాగినా ప్రయాణీకులు నిలిచెటట్లులేకపాయే**

**-చినుకు పడితే చిత్తడవుతున్న బస్టాండ్**

**రెండు దశాబ్దాలుగా నిలవని బస్సుకు నేడు సౌకర్యం శూన్యం**

**అందుబాటులోకి సరే..అవస్థలు చూడరా.?**

**ప్రయాణం ప్రయాస..చెత్త బస్టాండ్.శుద్ధి చేయరా**

**ఆత్రుతగా అందుబాటులోకి కనీసవసతులు కరువు**

**జనం అవస్థలు**

**బురద గుంటలతో అధ్వాన్నంగా ఆర్టీసీ బస్టాండ్**

**నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం కురవి బస్టాండ్**

**చినుకు పడితే చిత్తడే.ఊబిలా బస్టాండ్**

**వస్తే దిగబాటే.బస్సులకోసం ప్రయాణీకులు పాట్లు**

కురవి జూలై 27, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో ఆర్టీసీ ఎండిగా సజ్జనార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించినప్పటి రాష్ట్రంలో బస్టాండ్ ల పునరుద్ధరణకు పూనుకుని నూతన సొబగులు అద్దుతూవస్తున్నారు. ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా కురవి మండల కేంద్రము లో దాదాపు రెండు దశాబ్దాలుగా వాడుకలోలేకున్న ఆర్టీసీ బస్టాండ్ నుఇటీవలికాలంలో పునరుద్ధరించారు. ప్రయాణప్రాంగణమనే సూచీ బోర్డు ను ఏర్పాటు చేసి పాతదానికి నూతన వైభవం అన్నట్లుగా రంగులద్ది రంగంలోకి దింపారు.పసిద్ధ శైవక్షేత్రం భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయానికి రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలనుండి భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. దీనికితోడు ఖమ్మం, సూర్యాపేట, హైదరాబాద్ లకు వెళ్ళు బస్సులు ఈ ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగించాల్సిందే. సౌకర్యాలులేక ప్రయాణికుల నానా అవస్థలు పడుతున్నారు.చినుకు పడితే చిత్తడవుతున్న బస్టాండ్ ఆవరణంలో బస్సులు వస్తే దిగబడే పరిస్థితి నెలకొంది.ఆర్టీసి తమ ఆస్థులను కాపాడటం కోసం టెండర్ పద్ధతిన హద్దులు నిర్ణయిస్తూ పదిహేను లక్షల వ్యయంతో ప్రహరీ నిర్మించారు.ఆత్రుతగా అందుబాటులోకి తీసుకొచ్చిన సౌలతులు లేక ప్రయాణికులు ఇక్కట్లకుగురౌతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా కురవి బస్టాండ్ మారింది.కనీసం ప్రయాణికులకు కురవి బస్టాండ్ అందుబాటులోకి వచ్చిందనే విషయాన్ని ప్రచారం చేయకపోవడం ఆర్టీసీ చిత్తశుద్ధి ఏపాటిదో కొట్టొచ్చిన ట్లుకనిపిస్తుంది. ప్రాంగణంలో బస్సులరాకపోకలకుసంబంధించిన వాల్ పోస్టర్స్ ను ఏర్పాటుచేయకపోవడంతో బస్సులాగినా ప్రయాణీకులు నిల్చునే పరిస్థితిలేకపోయింది.



ఇటుచెత్త, అటుబురదగుంటలతో బస్టాండ్ ఆవరణం ఊబినితలపిస్తోంది. ఇప్పటికైనాఅధికారులు స్పందించిప్రత్యేక అధికారిని నియమించి ఎప్పటికప్పుడుబస్సుల సమాచారాన్నిప్రయాణీకులకు తెలియచేస్తూ బస్టాండ్ ప్రాంగణంలో సిసిఫ్లోర్ ను నిర్మించాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

**అధికారులు పట్టించుకోవడం లేదు.**



ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు.గంధసిరి జ్యోతి బసు. అవును ఇది బస్టాండేనానని ప్రయాణీకులు ముక్కున వేలుసుకుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ ఐ మహబుబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతి బసు అన్నారు.కురవి మండల కేంద్రము లోని ఆర్టీసీ బస్టాండ్ తేలిక పాటి వర్షాలకే బురద మయంగా మారుతుందని పలుమార్లు నిరసన వ్యక్తం చేసినా, విజ్ఞప్తి చేసినా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు.బస్టాండ్ లోకి బస్సులు రాగానే బురదలో దిగబడుతుండటంతో బస్సులు రాక రాక ప్రయాణికులు, కాలేజి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు

---

## కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చేయి

**-వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా**



కురవి,జూలై 27, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగులకు మొండి చేయి చూపాయని వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా ప్రభుత్వాలను విమర్శించారు.శనివారం నాడు కురవి మండలం కేంద్రంలో కందిపాటి ఉమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోఖాజామాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ జనాభా దామాషా ప్రకారం ఐదు శాతం నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. ప్రభుత్వాలు మాత్రం నయా పైసా పెంచలేదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వికలాంగులకు ఎన్నికల్లో పెన్షన్ 6000 రూపాయలు ఇస్తామని చెప్పి మేనిఫెస్టో ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వాలు అమలు చేయడంలోవిఫలమయ్యాయనివిమర్శించారు.బడ్జెట్ ని పెంచకపోవడం ,పెన్షన్లు ఇవ్వకపోవడంతో వికలాంగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వికలాంగులకు 5 శాతం బడ్జెట్ ను కేటాయించి ప్రభుత్వాలు ఇస్తానన్న 6000 రూపాయల పెన్షన్ ను తక్షణమే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కర్నాటి మల్లిఖార్జున్,బత్తిని వెంకన్న, ముత్తినేని సీతారామయ్య, కందిపాటి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిద్దాం

**యువత డాక్టర్ అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ బాషుమియా, పరికి మధుకర్**



చెన్నారావుపేట జూలై 27 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలలోని యువత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ భాషుమియా, పరికి మధుకర్ లు అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె దవఖానలో అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తుది శ్వాస వరకు దేశం కోసం సేవలందించి, యువత భవిత కోసం తపించే మహా వ్యక్తి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని అన్నారు. అనునిత్యం యువతలో నూతన ఉత్తేజాన్ని నింపుతూ, కలలు కనండి కలలు సహకారం చేయడం కోసం కృషి చేయండి అని యువతకు దిశానిర్దేశాన్ని ఇచ్చినటువంటి మహా వ్యక్తి అని వారు కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు వెంకట్ రెడ్డి, శివాజీ, ఏఎన్ఎం రమ, కలామ్స్ ఫౌండేషన్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, సమ్మెట బిక్షపతి, ఊడుగుల దీక్షిత్, ఆశ వర్కర్లు రాజమణి, లత, ఎం. లత, షాహీన్, ఆయిషా, రూపావతి, తదితరులు పాల్గొన్నారు.

---



## చల్లని చినుకులు...వేడి కంకులు

**రోడ్డుకు ఇరువైపులా మొక్కజొన్న పొత్తుల అమ్మకం**

**వేడివేడిగా తింటుంటే ఆమజానే వేరు**

**వర్షాకాలంలో మొక్కజొన్న పొత్తులకు డిమాండ్**



గీసుగొండ జులై 27 మేజర్ న్యూస్ (సూర్య): గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిత్యవసర సరుకులు,కూరగాయల రేట్లు మండిపోతున్నాయి.ఇదే బాటలో మొక్క జొన్న పొత్తుల రేట్లు పెరిగాయి.ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు,చలి తీవ్రత పెరగడంతో వేడివేడిగా మొక్కజొన్న పొత్తులు తినేందుకు చాలామంది ఇష్టపడుతున్నారు .గీసుగొండ మండలం వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి ఊకల్ క్రాస్ వద్ద రోడ్డు కి ఇరువైపులా చాలామంది మొక్క జొన్న కంకులను కాల్చి అమ్ముతున్నారు,వాటి తో పాటు స్వీట్ కార్న్ అమ్ముతున్నారు.వాతావరణం చల్లగా,చిరు జల్లులు పడుతుండటంతోరోడ్డుపై వెళ్లేవారు చల్లని వాతావరణంలో వేడిగా వాటిని ఆరగిస్తూన్నారు.వర్షాకాలంలో మొక్కజొన్న పొత్తులకు భారీ డిమాండ్ ఉండటంతో నిన్న మొన్న వరకూ పదిరూపాయాలు పలికిన ఒక్క మొక్కజొన్న పొత్తు20 రూపాయలకు అమ్ముతున్నారు. మొక్క జొన్న పొత్తుల్లో విటమిన్లు,ఫైబర్, ప్రోటీనులు సమృద్ధిగా ఉంటాయని వైద్యులు తెలుపుతున్నారు.

## గీసుకొండ మండల పశువైద్యాధికారిగా శ్రీకాంత్ రెడ్డి



గీసుగొండ జులై 27 మేజర్ న్యూస్ (సూర్య) ఇటీవల జరిగిన బదిలీల్లో బాగంగా రేగొండ మండలం రంగయ్య పల్లి గ్రామంలో పనిచేసిన పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి గీసుగొండ కు బదిలీ పై వచ్చారు.గీసుగొండ లో పనిచేసిన వడ్డే పల్లి రమేష్ మల్లంపల్లి గ్రామానికి బదిలీపై వెళ్లారు.

## నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గీసుగొండ జులై 28 మేజర్ న్యూస్ (సూర్య); మండలంలోని 15,16 డివిజన్ లకు చెందిన లబ్ధిదారులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.కొనాయమాకుల వద్ద నున్న రైతు వేదికలో ఉదయం 11 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, లబ్ధిదారులు ఒరిజినల్ ఆధార్ కార్డ్ ,జిరాక్స్ ను తీసుకొని సకాలం లో రావాలని సూచించారు.

## మార్కెట్ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ జూలై 27 మే జరిగిన న్యూస్ (సూర్య): నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లిలో శనివారం నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిని గ్రామ మాజీ ఎంపీటీసీ వినయ కుమారి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ బిచ్చ, సంజీవరెడ్డి ,యాకయ్య తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు కె వి సుబ్బారెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ జూలై 27 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లి గ్రామంలో అప్పలరావుపేట మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న కొనుగోలు చేసిన అజాక్స్ మిషన్ ని శనివారం నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ సంయుక్తంగా ప్రారంభించారు . కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావడ్య తిరుమల్ కాంగ్రెస్ మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు ,కే వి సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, పోలిశెట్టి భాను ప్రకాష్ ఈదునూరి దిలీప్ రామారాపు రాము వెంకటాపురం మాజీ సర్పంచ్ వంగాల బాబు మల్లయ్య సాయి రెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ వినయ్ కుమారి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ బిచ్చ సంజీవరెడ్డి యాకయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెళ్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

### తెలంగాణ బడ్జెట్‌లో అన్యాయం

### మోకు దెబ్బ అనంతుల రమేష్ గౌడ్



నర్సంపేట జూలై 27 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు.పట్టణంలోని సర్వాపురం గ్రామం లోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది.

ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కల్లు గీత వృత్తి దారులకు 68 కోట్లు, నీరా ప్రాజెక్టు కోసం 25 కేటాయించిందన్నారు.గీత కార్మికుల సంక్షేమ కోసం ఐదు వందల కోట్లు అవసరం కాగా అరవై ఎనిమిది కోట్లు ఎలా సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. ప్రతి జిల్లాలో నీరా కేఫ్ లు ఏర్పాటు చేస్తే 100 కోట్లు అవసరం కాగా 25 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దాని ద్వారా గీత కార్మికులకు రుణాలు మంజూరు చేసిందని, అలాంటి సౌకర్యం గత పదేళ్లగా లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ బహిరంగ సభలో వెయ్యి మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేశారని,మిగతా కార్మికులందరికి ఉచితంగా సేఫ్టీ మోకులు అందించాలని ఆయన కోరారు. అదే విదంగా గతంలో పెండింగ్ లో ఉన్న 7 కోట్ల 90 లక్షలు మంజూరు చేసున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని వెంటనే ఆ హామీ అమలాయ్యేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత చెట్ల పెంపకం, నీరా పరిశ్రమ అభివృద్ధి కోసం బడ్జెట్ సవరించి ఐదు వేల కోట్ల రూపాయలుకేటాయించాలని,తాటి, ఈత చెట్ల పై నుంచి పడి చనిపోయిన, శాశ్వత వికలాంగులయినా వారికి ఇచ్చే ఎక్స్ గ్రేషియా 5 నుండి 10 లక్షలకు పెంచాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్,మాచర్ల ఐలుమల్లు గౌడ్,రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగె మల్లేశం గౌడ్,కోశాధికారి మర్ద గణేష్ గౌడ్,మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



చెన్నారావుపేట జూలై 27 (సూర్య మేజర్ న్యూస్): జీపి ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ అన్నారు. శనివారం మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మండల అధ్యక్షులు కంచ దూడయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీలలో ఉద్యోగ కార్మికులుగా గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కరువైందని పాలకులు ఎందరు మారిన గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల బతుకులు మార లేదన్నారు.కేవలం వారిని బానిసలుగా చూస్తున్నారని గత ప్రభుత్వం 51 జీవో తీసుకువచ్చి మల్టీ పర్పస్ వర్కర్ విధానం ద్వారా సమయపాలన లేకుండా అందరూ అన్ని పనులు చేయాలని నిబంధనల నైపుణ్యం లేని పనుల వల్ల ట్రాక్టర్ నడిపేవారు కరెంటు స్తంభాల పనిచేసేవారు రాష్ట్రంలో చాలామంది చనిపోవడం జరిగిందన్నారు. కనీసం వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం లేక కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులకు అదనపు పనులు ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల శుభ్రపరచడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పారిశుద్ధ్య పనులు చేయడం చేయించడం జరుగుతుందని రాష్ట్రంలో అనేక కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నార న్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో కనీస వేతనాలు అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఏడు నెలలు గడుస్తున్న పెండింగ్ వేతనాలు 6 నుంచి 8 నెలలుగా బకాయి పడ్డాయని ఆ వేతనాలు కూడా ఈ మధ్య గ్రాంట్ 150 కోట్ల పైనమంజూరు చేసినప్పటికి చాలా పంచాయతీలలో పెండింగ్ వేతనాల గ్రాంట్ రాలేదన్నారు. తక్షణమే పంచాయతీల వారిగా వివరాలు సేకరించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వమే నేరుగా గ్రాంటు మంజూరు చేసి ప్రతి నెల మొదటి తారీకున వేతనాలు చెల్లించాలని కనీస వేతనాలు అమలు చేయాలని ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లింపులు చేయాలని జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి పంచాయతీలలో పనిచేయుచున్న అర్హత కలిగిన ఇతర సిబ్బందిని గుర్తించి పర్మినెంట్ చేయాలని పంచాయతీ సిబ్బంది అందరికి ఇన్సూరెన్స్ సౌకర్యం 5 లక్షల రూపాయలు అమలు చేయాలని ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయల సౌకర్యం కల్పించాలని పంచాయతీ సిబ్బందికి దహన ఖర్చులకు ఇచ్చే 10వేల రూపాయలను 30వేల రూపాయలకు పెంచి అమలు చేయాలన్నారు. పిఎఫ్, ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ తమ హక్కుల కోసం తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుండె ఐలయ్య, బొక్కల శ్యాం కుమార్,జన్ను శ్రీను,కన్నం యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్‌గా హేమ బాధ్యతలు స్వీకరణ

చిట్యాల, జులై 27 మేజర్ న్యూస్: మండల నూతన తహశీల్దార్ గా హేమ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహశీల్దార్ కాజా మొహీయుద్దీన్ కలెక్టరేట్ కు బదిలీ కాగా అతని స్థానంలో పలిమెల మండల తహశీల్దార్ గా విధుల్లో ఉన్న హేమ ను చిట్యాల తహశీల్దార్‌గా జిల్లా కలెక్టర్ నియమించారు. చిట్యాల నూతన తహశీల్దార్ గా హేమ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ హేమ కు డిప్యూటీ తహశీల్దార్ రామచంద్ర రావు, ఆర్ఐ భాస్కర్ల రాజు, జూనియర్ అసిస్టెంట్ లు





నఫీస్ ఉన్నిసా, దేవేందర్ రెడ్డి, లక్ష్మణ మూర్తి, సిబ్బంది చెక్క శ్రీనివాస్, సరస్వతి, మమత, సతీష్, సమ్మయ్య, రాజు, శివ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# కార్డియోపల్మోనరీ పునరుజ్జీవనం సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూలై 27 మేజర్ న్యూస్సూర్య: కార్డియోపల్మోనరీ పునరుజ్జీవనం(సిపీఆర్) ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు




సమావేశపు హాలులో డా ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్ పునర్జన్మ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఅకస్మాత్తుగా పడిపోయిన వ్యక్తులకు తక్షణమే సిపిఆర్ అందించడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఎలాంటి కారణం కనీసం గుర్తించడానికి కూడా అవకాశాలు లేకుండా అకస్మాత్తుగా పడిపోతే అది గుండెపోటుకు కారణమని గుర్తించి తక్షణం సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సిపిఆర్ ప్రక్రియ నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితిల్లో సిపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు సిపీఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తులకు సిపిఆర్ చేయు విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అంబులెన్సు వచ్చే వరకు సిపిఆర్ చేస్తూ ఉండాలని తెలిపారు. గుండెను వత్తిడి చేయడంతో పాటు నోటి నుండి శ్వాసను అందించాలని, అలాగే గడ్డాన్ని తలను క్రిందకు పైకి కదిలించాలని తెలిపారు.అనంతరం సిపిఆర్ ఎలా చేయాలో నమూనా చేసి



చూపించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, సిపిఓ శామ్యూల్, డిపిఓ నారాయణ రావు, డిఆర్డీఓ నరేష్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు నవీన్, వైద్యులు డా ప్రవీణ్, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదు

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### విధి నిర్వహణలో అలసత్వం వహించినందుకు ఇద్దరు

### ఎస్ఐలు ఇద్దరు జావాన్‌లకు షోకాజ్ నోటీసులు

వరంగల్ టౌన్, జూలై 27, మేజర్ న్యూస్: పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకర్ అన్నారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలు భాగంగా సానిటేషన్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఒకటవ డివిజన్ లోని పెగడపల్లి, ముచ్చర్ల పలివేల్పుల, విజయ లక్ష్మి కాలనీ తో పాటు కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ ప్రాంతాలలో పర్యటించి సమర్ధవంతంగా నిర్వహించుటకు సిబ్బందికి సూచనలు చేశారు. శానిటేషన్ పరిశీలన లో భాగం గా విధి నిర్వహణ లో అలసత్వం వహించిన ఇద్దరు శానిటరీ ఇన్స్పెక్టర్ లకు, ఇద్దరు జవాన్ లకు షోకాజ్ నోటీసు లు జారీ చేయాలని కమీషనర్ సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. అనంతరం కమిషనర్ పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించి హాజరు వేసిన సిబ్బంది వారే అని నిర్ధారణ జరిపి గత రెండు రోజులుగా పారిశుధ్య సిబ్బంది నిర్వహించిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరు వేసిన సిబ్బంది ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారో ఆయా ప్రాంతాలకు వెళ్లి ప్రస్తుతం నిర్వహిస్తున్న పనులు





ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. ముచ్చర్ల ప్రాంతం లో అర్బన్ మలేరియా సిబ్బంది నిర్వహించే రోజు వారి పనులను బయలజిస్ట్ ను అడిగి తెలుసుకున్న కమీషనర్ దోమల నివారణకు ఉపయోగించే పద్ధతులు ఏమని అడిగిన నేపద్యం లో దీర్ఘ కాలం నిల్వ గల నీటిలో దోమ లార్వాల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందని, ప్రజలకు అవగాహన కల్పనలో భాగం గా ఇళ్లలోని కూలర్లు టైర్లు కొబ్బరి చిప్పలలో నీరు నిల్వకుండా సూచనలు చేయడం జరుగుతుందని, ఒకవేళ ఏదైనా పాజిటివ్ కేసు నమోదైతే సంబంధిత ప్రాంతంలో గ్యాంగ్ వర్క్ పనులు నిర్వహించి యుద్ధ ప్రాతిపాదికన లార్వాలను అరికట్టడం జరుగుతుందని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండడానికి మలాథియాన్ ను స్ప్రే చేస్తామని ఫ్యాగింగ్ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఇంజనీరింగ్ అధికారులు రోడ్ల పైన గుంతలు లేకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించిన క్రమం లో సిబ్బంది షిఫ్ట్ ల వారిగా విధులు నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.నీరు ఎలా శుద్ధీకరణ జరుగుతుంది అనే అంశాన్ని ఇన్చార్జి ఎస్ ఈ ని అడిగి తెలుసుకున్న కమీషనర్ వర్షాకాలం నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్సీ రాజయ్య సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, బయలజీస్ట్ మాధవ రెడ్డి, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవీందర్ , ఏఈలు దొడ్డి పాటి హరికుమార్, రాగి శ్రీకాంత్ ,సానిటరీ ఇన్స్పెక్టర్లు స్రవంతి భాషా నాయక్ హెల్త్ అసిస్టెంట్ మధుకర్ పాల్గొన్నారు.



# యుద్ధప్రాతిపదికన వాహన మరమ్మత్తులు పూర్తి చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### స్క్రాప్ తరలింపు చేపట్టకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన మేయర్

### వాహన షెడ్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్

వరంగల్ టౌన్, జూలై 27, మేజర్ న్యూస్: యుద్ధ ప్రాతిపదికన వాహన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హనుమకొండలోని బాలసముద్రం లో బల్దియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాహన షెడ్డును శనివారం మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వాహనాలకు కొనసాగుతున్న మరమ్మత్తులు, షెడ్డు లో చేపట్టాల్సిన సివిల్ పనుల నిర్వహణ తీరు ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ షెడ్డు లో అంతర్గత రహాదారులు, డ్రైన్స్, సివిల్ పనులను వెంటనే పూర్తి చేయాలనీ అన్నారు. వాహన షెడ్డులో స్మార్ట్ సిటీ నిధులతో సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ సివిల్ పనులలో భాగంగా పైప్ లైన్ వేసే క్రమం లో తవ్విన మట్టిని తిరిగి అదే మట్టితో పూర్చడం వల్ల వర్షాకాలం నేపద్యం లో షెడ్డు ఆవరణ అంతా బురదమయం కావడం పట్ల మేయర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అట్టి మట్టిని తక్షణమే తొలగించి డస్ట్ మొరం వేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మరమత్తుల కోసం వచ్చే స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్ లు, తిప్పేర్లు, జె సి బి, తదితర అన్ని రకాల వాహనాల పరిపాలన పరమైన అనుమతుల ప్రక్రియ త్వరగా ముగించి 2,3 రోజుల్లో మరమత్తులు పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. స్క్రాప్ కు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తి అయిననూ స్క్రాప్ తరలింపు చేపట్టక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన మేయర్ వెంటనే తరలించేలా కాంట్రాక్టర్ ను ఆదేశించాలని ఎస్ ఈ కి సూచించారు. బాలసము ద్రంతో పాటు పోతన నగర్ సెకండరీ ట్రాన్సర్ఫేషన్ పనుల్లో వేగం పెంచి త్వరితంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర రాజయ్య, డి ఈ సంతోష్ బాబు, ఏ ఈ సంతోష్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐ అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

గణపురం జులై 27 మేజర్ న్యూస్ సూర్య:ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రేఖ అశోక్ ను శనివారం కాంగ్రెస్ నాయకులు, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు పోషాల మహేష్ గౌడ్ ఎస్ సి విభాగం నాయకులు దూడపాక దుర్గయ్యలు ఉన్నారు.



## విద్యార్థులకు స్టీలు ప్లేట్స్, గ్లాసుల పంపిణీ



కేసముద్రం, జూలై 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి,పదోన్నతి పొంది అదే పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం నియామకమై విధులు నిర్వహిస్తున్న కుర్న హరినాథ్ తమ తల్లిదండ్రులైన దివంగత భాగ్యమ్మ, కొమురయ్య ల జ్ఞాపకార్థం శనివారం పాఠశాలలోని విద్యార్థులకు భోజనం చేసేందుకు స్టీల్ ప్లేట్స్, గ్లాసులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుండు సురేందర్ ,వెలమల భాస్కర్ , వీసం నరసయ్య , హేమలత పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి పెద్ద పీట

### రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### ల్యాదెల్ల రాము - కాంగ్రెస్ పార్టీ

### కంటెస్టెంట్ అభ్యర్థి 15వ డివిజన్



గీసుగొండ జూలై 27మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రాష్ట్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించిందని కాంగ్రెస్ పార్టీ 15వ డివిజన్ కు చెందిన కంటెస్టెంట్ అభ్యర్థి ల్యాదెల్ల రాము తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుటుందన,రైతులకు అండగా ఉండటం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ,బడ్జెట్ లో 72659 కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించడం అభినందనీయమని అన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగా వరి పంటకు బోనస్ కు ఈబడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు తెలిపారు.రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,రాష్ట్ర ప్రభుత్వానికి రైతులందరి తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సీజన్లో వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా

### వ్యాధులను అరికట్టాలి



మహబూబాబాద్ టౌన్, జులై 27, మేజర్ న్యూస్ (సూర్య): ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఈదులపూసపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంబాలపల్లి ని శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం కృష్ణార్జునరావ్ మాట్లాడుతూ ఈ సీజన్లో వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులను అరికట్టాలని సూచించారు అలాగే పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు వేడిగా వండిన పదార్థాలను భుజించాలని తెలిపారు మంచినీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని అన్నారు అలాగే పంచాయతీ సెక్రటరీ మరియు లయన్ డిపార్ట్మెంట్ ను కలుపుకొని నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, ఎం ఎల్ హెచ్పి సౌజన్య ఆశలు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సమ్మయ్య గౌడ్



కేసముద్రం, జూలై 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ కు చెందిన వృక్షాల లీలా కుమారి గత రెండు రోజుల క్రితం మృతిచెందగా, కిష్టాపురం కు చెందిన నబీ సాబ్ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శుక్రవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎండి రఫీ, లలిత, అలీ పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పదవికి నామినేషన్ దాఖలు



మరిపెడ,జూలై 27, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి మరిపెడ మండలం కేం ద్రాన్ని చెందిన యువ నాయకులు జర్పుల విజయ్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండలాల యూత్ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ముఖ్యంగా జిల్లా మరియు నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు భారీగా ప్రచారం చేసి మద్దతుగా నిలువాలన్నారు.నూతన అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులకు, మండల అధ్యక్షులకు,టిపిసిసి చర్యలు చేపట్టిన అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష పదవికి ఆన్లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశానని.ఈ యొక్క ఆన్లైన్ ఓటింగ్ ఆగస్టు 5వ తారీఖు నుండి సెప్టెంబర్ 5వ తారీఖు వరకు ఉంటుంది ప్రతి ఒక్కరూ తమ మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని ఆశిస్తున్నాను అన్నారు

## పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

### మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్లు అందించాలి

### బిఆర్టియూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



నర్సంపేట జూలై 27 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని బిఆర్టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. 180 మంది కార్మికులు దళిత బలహీన వర్గాలకు చెందిన కార్మికులు ఉన్నారని నెల జీతం మీదనే ఆధారపడి కుటుంబాలు జీవనం గడుపుతున్నారని, ఇలాంటి పరిస్థితులలో నెలల తరబడి వేతనాలు రాక బయట అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఆరు నెలలకు కార్మికులకు ఇచ్చే సబ్బులు, నూనె, గ్లౌజులు, సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమై వర్షాలు తీవ్రంగా పడుతున్నందున కార్మికులకు రెయిన్ కోట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, అధ్యక్షుడు బొచ్చు భాస్కర్, ఉపాధ్యక్షుడు అలువాల రాజు, దాడువాయి యూనియన్ రాష్ట్ర నాయకులు పెరమాండ్ల రవి, తడిగొప్పుల రణదీష్ ,రమేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన గుర్రంపేట ఎస్సీ కాలనీ వాసులు

### ఓసి త్రీ బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇబ్బందులు పడుతున్నామని వినతి



భూపాలపల్లి రూరల్ జూలై 27 మేజర్ న్యూస్ సూర్య:గుర్రంపేట ఎస్సీ కాలనీ వాసులు శనివారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఓసి త్రీ బాంబు బ్లాస్టింగ్ వల్ల కలిగే ఇబ్బందులను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సీతక్క వెంటనే స్పందించి కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి గుర్రంపేట ఎస్సీ కాలనీ పరిస్థితిని వివరించారు. వెంటనే సింగరేణి అధికారులతో మాట్లాడి ఎస్సీ కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

## విద్యార్థులు న్యాయపరమైన చైతన్యాన్నిపొంది ఉండాలి

### జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత

### మహిళలకు అండగాడివిసి యాక్షన్ చట్టం

నెల్లికుదురు జూలై 27 మేజర్ న్యూస్(సూర్య): నేటి సమాజంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నప్పటికీ న్యాయపరమైన చైతన్యం తప్పనిసరిగ పొంది ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలోమండల న్యాయ సాధికారత తొర్రూరు సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ మట్ట సరిత అవగాహన కల్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో సీనియారిటీ పెరుగుతున్న కొద్దీ జూనియర్లపై రాగింగ్ జరుగుతూ ఉంటుందని, రాగింగ్ సరదాగాఉండాలి కానీ అవతల వ్యక్తి మనస్థాపం చెందినఉన్నట్లయితే యాంటీరాగింగ్ స్వాడ్ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చని తెలిపారు.విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేరిన వారిపైట్రాఫిక్ కానీ ర్యాగింగ్ కానీ ఎటువంటి కేసునమోదైతే వారి ఉద్యోగాలుచేతికందకుండా పోతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరిగకుటి శ్రీనివాస్ రెడ్డి,ఎస్త్సై రమేష్ బాబు,ఐకెపి సెంటర్లలో మహిళలకు డివిసి ఆక్టిపై అవగాహన మండల కేంద్రంలోని ఐకెపి హాల్లో ఏపీఎం వరదయ్య ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జెడ్ మట్ట సరిత భర్త చేత వేధింపబడుతున్న మహిళలకు డివిసి యాక్షన్ పై అవగాహన కల్పించారు.భర్త భార్యను చిత్రహింసలు పెట్టి




వదిలించుకోవాలని చూసిన, వదిలేసిమెయింటెనెన్స్ ఖర్చులు చెల్లించకపోయిన,నాకు ఎటువంటి ఆస్తులు లేవనివదిలించుకోవాలని చూసిన డివిసి ఆక్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు.అడ్వకేట్ ఖర్చులు పెట్టుకోలేని నిరుపేదలకు కూడాడివిసి ఆక్ట్ లోప్రభుత్వం తరపునుంచి ఉచిత అడ్వకేట్ వారి కేసు పై వాదిస్తారని తెలిపారు.మహిళల వైపు న్యాయం ఉండిభర్త చేత వేధింపులుపడుతున్న ప్రతి ఒక్కరికిడివిసి ఆక్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు.

## భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం

**ఉధృతంగా ప్రవహిస్తున్న మోరంచ వాగు**

**21 అడుగులకు చేరిన గణపసముద్రం నీటిమట్టం.**

**మత్తడితో పరవళ్ళు తొక్కుతున్న బుద్ధారం వంగపల్లి వాణి చెరువు**

**భారీ వర్షాలతో రోడ్లన్నీ బురదమయం**



గణపురం,జూలై 27 మేజర్ న్యూస్ సూర్య: ఎడతెరిపిలేని వర్షాలతో జనజీవరం అస్తవ్యస్తమవుతుంది గత వారం రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలతో రోజువారి పనులు చేసుకోలేక జనం ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షంతో మండల కేంద్రంలోని కాకతీయులు నిర్మించిన గణపసముద్రం సరస్సు నీటిమట్టం 21 అడుగులకు చేరింది.పై భాగంలో ఉన్న బుద్ధారం గ్రామ శివారులోని వంగపల్లి వాణి చెరువు,బాగిర్తి పేట చెరువు లు పూర్తి స్థాయి నీటి మట్టం నిండి మత్తడి పోస్తున్నాయి. గ్రామాల్లోని చిన్న చిన్న కుంటలు చెరువులు పూర్తిగా నిండి జల కళ సంతరించు కోవడంతో రైతుల సంతోషంతో వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు.మండల కేంద్రం నుండి కొండాపూర్ వెళ్లే మార్గంలో ఉన్న మోరంచ వాగు ఉదృతంగా ప్రవహిస్తుండటంతో వాగవతలి గ్రామాల ప్రజల రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి.వరద ఉధృతి అధికంగా ఉండడంతో గణప సముద్ర నీటి మట్టం రోజు రోజుకూ పెరుగుతుంది. శనివారం గణపసముద్రం పూర్తిస్థాయి నీటిమట్టం 30 ఫీట్లకు గాను 21ఫీట్లకు చేరింది. మోరంచ వాగుకు వరద ఉధృతి పెరుగుతుంది.



# ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను త్వరితంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, జూలై 27, మేజర్ న్యూస్: ప్రత్యేక ప్రజావాణి లో స్వీకరించిన అర్జీలను త్వరితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో జరిగిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, డిఆర్డీఓ కౌసల్యాదేవి,





జెడ్పీ సీఈఓ రామిరెడ్డి లతో కలసి కలెక్టర్దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. గ్రీవెన్స్ లో మొత్తం 17 దరఖాస్తు లు రాగా, డిఆర్డీఓ 11, పౌరసరఫరాల శాఖ 1, డి డబ్ల్యూఓ 2, సఖి 1, పోలీస్ శాఖ 1, జిల్లా ఉపాధి కల్పన అధికారి 1, సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో సంబం. దిత శాఖల అధికారులు, సిబ్బంది, వృద్ధులు, దివ్యాంగులు తదితరులు ఉన్నారు.

### బ్లాస్టింగ్ తో ఏర్పడుతున్న సమస్యలపై

## పరిశీలన కమిటీ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూలై 27 మేజర్ న్యూస్ సూర్య:గుర్రంపేట ఎస్సి కాలనీలో సింగరేణి బ్లాస్టింగ్ వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు పరిశీలనకు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, సింగరేణి అధికారులతో గుర్రంపేట్ గ్రామంలో సింగరేణి సంస్థ ఉపరితల ఘని వల్ల ఏర్పడుతున్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి, వ్యవసాయ శాఖ, పంచాయతి అధికారి, పరిశ్రమల శాఖ జిఎం, కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ శాఖ, ఆర్డిఓ ఎంపిడిఓ, ఆర్డీఓ, ఎంపిడిఓలతో కమిటీ ఏర్పాటు చేశామని, అట్టి కమిటీ గ్రామంలో పర్యటించి 15 రోజుల్లో నివేదిక అందచేయాలని ఆదేశించారు.

కాలనీ ప్రజలు సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఉపరితల ఘని వల్ల ఇళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద రాళ్లు వస్తున్నాయని భయబ్రాంతులకు గురవుతూ జీవనం సాగించాల్సి వస్తుందని తమకు న్యాయం చేయాలని గుర్రంపేట ఎస్సీ కాలనీ వాసులు చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలపైనివేదికలు అందచేయాలని పేర్కొన్నారు. బ్లాస్టింగ్ ప్రభావంతో ఏ మేరకు నష్టం వాటిల్లుతుందో, అంచనా వేసి కమిటీ పూర్తి నివేదికను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు, సింగరేణి జీఎం హబీబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా శ్రీ చైతన్య పాఠశాలలో బోనాల పండుగ









హనుమకొండ, జూలై 27, మేజర్ న్యూస్: సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలాకిషన్ పురాలోని శ్రీ చైతన్య పాఠశాలలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ తెలంగాణలో ప్రధానమైన పండుగలో బోనాల పండుగ ఒకటి అని అన్నారు. ఆషాడ మాసంలో బోనాల పండుగను చేసుకోవడం మన ఆనవాయితీగా తెలంగాణ ప్రాంతంలో వస్తుందని తెలిపారు. బోనాలను గ్రామ దేవతలకు సమర్పిస్తారని పేర్కొన్నారు. బోనమ్ అంటే తెలుగులో భోజనం అని అన్నారు. ఇది మాతృ దేవికి నైవేద్యం అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజిఎం చేతన్,ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సీమ, కో ఆర్డినేటర్లు సరిత, కళ్యాణి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జిలు ప్రణీత,రజిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న బీజేపి నాయకుడు నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయచందర్ రెడ్డి



గీసుగొండ జులై 27 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జి కంబాల శ్రీనివాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోని మరణించగా వారి ప్రార్థివ దేహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రబారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి,సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్,ముల్క ప్రసాద్,మొలుగూరి శ్రీనివాస్,కక్కెర్ల శ్రీనివాస్,మచ్చపూర్ బూత్ అధ్యక్షులు నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శులు కోంగర రవికుమార్,మరిపుడి శ్రీనివాస్, అరకట్ల ప్రవీణ్ ,కూతురు రాజు,చొక్కాం శ్రీనివాస్,గట్ల భిక్షపతి, మరిపుడి రోశయ్య,బుర్ర నాగరాజు,సందీప్ ముకుందాం రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ చేయుత



భూపాలపల్లి రూరల్ జూలై 27 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా నాచారం గ్రామానికి చెందిన మజార్ఉస్సేన్ 14 నెలలుగా మెదడు లో రక్త స్రావం పక్షవాతంతో బాధపడుతుండగా మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ చేయుత నందించింది. ఇప్పటి వరకు కొంత అప్పు చేసి 7 లక్షలు హాస్పిటల్ ట్రీట్మెంట్ కు చెల్లించారనిఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇతనికి మందులు కూడా కొనుక్కోవడానికి స్థోమత లేని పరిస్థితి తెలుసుకొని మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రన్ అనే స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి జనవరి 2024నుండి ఇప్పటి వరకు ప్రతి నెల సరిపడ ఇరువై రెండు వేల మందులను అందచేసారు, ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్న సంస్థ ఫోన్ నంబర్ 8790005140 ను సంప్రదించాలని సంస్థ ప్రతినిధి తెలిపారు.

## ఎస్ఐ శ్వేతా పై చర్యలు తీసుకోవాలి

జఫర్:గడ్, జూలై 27 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర బెడ్జెట్ లో విద్యారంగానికి 7.3 శాతం నిధులే కేటాయించారని విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్దం దగ్ధం చేసి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులపై తప్పుడు కేసులు పెట్టిన జనగామ ఎస్ఐ శ్వేత పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దడిగే సందీప్, ధర్మ భిక్షం లపై కేసులు నమోదు కక్ష్య పూరితంగా పెట్టారని, ప్రజాసౌమ్య బద్దంగా విద్యార్థులకు బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని నిరసన తెలుపుతూ ఉంటే పోలీసులు కేసులు నమోదు చేసి భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. తమ నిరసన వల్ల ఎవరికి ఇబ్బంది కలగలేదని పోలీస్ స్టేషన్లో ముందస్తు సమాచారం ఇస్తే నిరసన తెలియజేశారని అని అన్నారు.పోలీసులు అధికార పార్టీ కి తొత్తుగా వ్యవరిస్తున్నారు అన్నారు . వెంటనే కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేని యెడల రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ చేపడుతామని ఎస్ఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# పాఠశాలల కాంప్లెక్స్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

### విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్

### బురదలో వరి నాట్లు వేసి నిరసన తెలిపిన ఏఐఎస్ఎఫ్ నాయకులు




గణపురం జులై 27 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని పాత ఎమ్మార్వో కార్యాలయం, పాఠశాలల కాంప్లెక్స్ రోడ్డు కు వెంటనే మరమ్మతులు చేపట్టి నూతన రోడ్డును నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు..సోతుకు.ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బురదలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో గుంతలమయం కావడం వల్ల పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతూ వెళుతున్నారని వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ రోడ్డును అనుకొని మోడల్ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, బీసీ బాలికల హాస్టల్ ఉన్నాయని సుమారు 1500 నుండి 1800 మంది విద్యార్థులు ప్రతిరోజు ఇబ్బందులు పడుతూ పాఠశాలలకు వెళ్లడం జరుగుతుందన్నారు. పాఠశాలలకు అనుకొని మార్కెట్ యార్డ్ గోదాం ఉండడంవల్ల సుమారు రోజుకు 30 నుండి 50 లారీలు నడవడం వల్ల రోడ్డు పూర్తిగా పాడైపోయి గుంతలు ఏర్పడి బురద మయం కావడం జరిగిందన్నారు. ప్రతిరోజు విద్యార్థులు బురదలో వెళ్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.చాలా మంది విద్యార్థులు జారి పడడం జరిగిందన్నారు. ముఖ్యంగా వాహనదారులు, విద్యార్థుల తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా వెంటనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. గతంలో అధికారులు ప్రజాప్రతినిధులు రోడ్డు వేస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని గుర్తు చేశారు. ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రవీణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఓద్దుల సాకేత్ రెడ్డి,దాసరి నగేష్, గోశిక సంపత్, జన్ను నాని, సాయి,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించాలి

### ఏఈఓ రామకృష్ణ



నర్సింహుల పేట జూలై 27 సూర్య మేజర్ న్యూస్. పత్తి పంటలు రసం పిలిచే పురుగుల నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించాలి ఏఈఓ రామకృష్ణ. శనివారం మండలంలోని వంతడుపుల గ్రామ శివారులోని పత్తి పంటలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రసం పీల్చే పురుగుల నియంత్రణ కోసం అవసరాన్ని బట్టి 1 నుండి 2 మి.లీ మెనోక్రోటో ఫాస్ 2 మి.లీ లేదా మిథైల్ డెమటాస్, 0.4 గ్రాముల లేదా ఇమిడాక్లోఫ్రిడ్, 0.2 గ్రాముల లేదా ఎసిటామిఫ్రిడ్, 0.2 గ్రాముల లేదా థయోమిథాక్సామ్ ,లేదా 1.5 గ్రాముల ఎసిఫేట్ లో ఒక దానిని లీటరు నీటికి కలిపి మొక్క పూర్తిగా తడిచేల పిచికారి చేయాలి. తెల్ల దోమ నియంత్రణ చర్యల్లో భాగంగా 2 మి.లీ. ట్రైజోఫాస్ లేదా 2 మి.లీ ప్రొఫేనోఫాస్ లేదా 1.5 గ్రా.ఎసిఫేట్ లేదా 5.0 మి.లీ- వేపనూనె లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిసేలా పిచికారి చెయ్యాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అలవాల వెంకన్న, అలువాల బానోత్ బద్రు, అలువాల నరేష్ తదితరులు రైతులు పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనులకు తీవ్ర అన్యాయం

ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కేతిరి రాజయ్య



కాటారం, జూలై 27, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజయ్య పత్రిక ప్రకటనలో ఆరోపించారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రసంగంలో అవస్తవాలు మాట్లాడారని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ వ్యయం 2,20,945 లక్షల కోట్లలో గిరిజనుల జనాభా నిష్పత్తి 10% ప్రకారం 22 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా, కేవలం 17,056 కోట్లు మాత్రమే కేటాయించడం అసెంబ్లీ సాక్షిగా గిరిజన సమాజాన్ని తప్పుదోవ పట్టించడమే నాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజలకు ఇచ్చిన హామీలన్నింటిని 100 రోజుల్లో అమలు చేస్తానన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి బడ్జెట్లో హామీలకు నిధులు కేటాయించకుండా గిరిజనుల మోసం చేసిందని విమర్శించారు. ట్రై కార్ సంస్థ ద్వారా గిరిజనులు అందరికీ 90 శాతం సబ్సిడీ రుణాలు అందిస్తామన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కేటాయించిన 420 కోట్లలో తగ్గించి ప్రభుత్వం బడ్జెట్లో కేవలం 300 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఏకలవ్య కార్పొరేషన్, సేవాలాల్ మహారాజ్ కార్పొరేషన్, ఆదివాసి కార్పొరేషన్ అభివృద్ధి కొరకు ఒక్కొక్క కార్పొరేషన్ కి 1000 కోట్ల నిధులతో కూడిన కార్పొరేషన్ నియమించాలన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి గిరిజన కుటుంబానికి గిరిజన బంధు తరహాలో 12 లక్షల రుణ సౌకర్యం కల్పిస్తామన్న హామీకి బడ్జెట్లో ఒక రూపాయి కూడా కేటాయించలేదన్నారు. సమ్మక్క సారక్క గ్రామీణ ఆదివాసి అభివృద్ధి పథకం కింద ప్రతి గూడెం, తండా గ్రామపంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా బడ్జెట్లో కేటాయింపు చేస్తామని హామీని గాలికి వదిలేసారని ఆరోపించారు. ఉన్నత చదువుల కొరకు వెళ్లే విద్యార్థులకు స్కాలర్షిప్ నేటికీ పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేయాలని అన్నారు.

## సి.పి.ఆర్. చేసే విధానంపై

# ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 27, మేజర్ న్యూస్: హఠాత్తుగా గుండె పోటు సంభవించడం తో ఆకస్మికంగా ఎంతో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారికి సి.పి.ఆర్. చేసి రక్షించ వచ్చని జడ్పి సి.ఈ.ఓ. అనిల్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి సీపీఆర్ విధానం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి సి.పి.ఆర్. విధానం పై వైద్యులచే శిక్షణ ఇప్పించారు. అనంతరం జడ్పి సి.ఈ.ఓ. మాట్లాడుతూ హఠాత్తుగా గుండెపోటు రావడంతో పడిపోయిన వారికి సి.పి.ఆర్.ప్రాథమిక చికిత్స లా పనిచేస్తుందని, ప్రాణాలను రక్షించిన వారు అవుతారన్నారు. అందుకోసం సి.పి.ఆర్. విధానం ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని, ఆసక్తి ఉన్నవారికి అవగాహన కల్పించాలన్నారు. తదనంతరం దగ్గర లో ఉన్న హాస్పిటల్ కు తరలించి పూర్తి స్థాయిలో వైద్య చికిత్స అందించడం ద్వారా విలువైన ప్రాణాలను రక్షించడం తో పాటు ప్రాణ దాత గా నిలుస్తారన్నారు.డాక్టర్ లు, ఆశ కార్యకర్తలకు సి.పి.ఆర్.విధానం పై



శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, డాక్టర్ లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు పనుల బిల్లులు ఇవ్వకుండా బిఆర్ఎస్ నాయకులు ఇబ్బంది పెట్టారు...!

### భరించలేకనే బిఆర్ఎస్ పార్టీ నుండి బయటికి వచ్చా

### చెన్నారావుపేట మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి

చెన్నారావుపేట జూలై 27 (సూర్య మేజర్ న్యూస్): మిషన్ భగీరథ కాంట్రాక్టు పనుల బిల్లులు ఇవ్వకుండా బిఆర్ఎస్ నాయకులు ఇబ్బంది పెట్టారని అది భరించలేకనే బిఆర్ఎస్ పార్టీ నుండి బయటికి వచ్చినట్లు చెన్నారావుపేట మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని శంకరం తండా గ్రామ శివారు వాయిల్ తండాలో 2018 వ సంవత్సరంలో రూ.8 లక్షల వ్యయంతో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను ఓం శ్రీ సాయి కాంట్రాక్టర్ పేరుమీద పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. సంబంధిత కాంట్రాక్టర్, రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి అకౌంట్ లో 2023 డిసెంబర్ నెలలో పనులకు సంబంధించిన బిల్లులను సంబంధిత మిషన్ భగీరథ అధికారులు జమ చేయడం జరిగిందన్నారు. అకౌంట్ లో జమ అయిన రూ. 8 లక్షలలో కేవలం రూ.5 లక్షలు మాత్రమే తనకు ఇచ్చినట్లు తెలిపారు. మరో రూ.3 లక్షలు ఎన్ని మార్లు అడిగినా ఇవ్వడం లేదన్నారు. ఇదే విషయాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు కూడా నిర్వహించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. గత ఏడు నెలలుగా సొంత బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెట్టే ఇబ్బందులను



భరించలేకనే బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి బయటికి వచ్చినట్లు తెలిపారు. కాంట్రాక్టు పనులకు సంబంధించిన మిగతా డబ్బులు రూ.3 లక్షలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న బుర్రి తిరుపతి పై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాక గత పది సంవత్సరాల పాటు బిఆర్ఎస్ పార్టీలో తనకు సహకరించిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బొంత సారయ్య పాల్గొన్నారు.

## ఓవర్ స్పీడ్ కారణంగా

# ఎమ్మార్ లారీ బోల్తా



మల్హార్, జులై 27 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రమైన తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ప్రాంగణంలో ఓవర్ స్పీడ్ కారణంగా ఎమ్మార్ లారీ బోల్తా పడింది. ఓవర్ స్పీడ్గా ఉన్న ఎంప్టీ లారీ ఆకస్మికంగా మూలమ లుపు వద్ద తిప్పడంతో బోల్తా పడినట్లు సమాచారం. లారీ సమీపంలో కూలీలు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# దివ్యాంగులను కించపరచడం ఐఏఎస్ స్మితా సబర్వాల్‌కు సబబు కాదు

### టిడిపి పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్



ఆత్మకూర్ జూలై 27, (సూర్య న్యూస్): దివ్యాంగులను కించపర చడం ఐఏఎస్ స్మిత సబర్వాల్ కు సబబు కాదని, అంగవైకల్యం కలి గిన వారు ఐఏఎస్ పదవులకు అర్హు లు కాదని తను సామాజిక మ ధ్యమాల్లో ట్వీట్ చేసిన విధానాన్ని తప్పుపడుతూ వారి యొక్క వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన వారి లోపాలను గుర్తించి అవహేళన చేస్తూ మాట్లాడిన ఐఏఎస్ అధికారిపై చట్టపర్యమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని కందుకూరి నరేష్ డిమాండ్ చేశారు. అంటే ఐఏఎస్ అధికారి మాట్లాడిన విధానాన్ని తానుకు తాను పునరాలోచించుకొని తప్పుగా మాట్లాడానని బహిరంగంగా వికలాంగులకు క్షమాపణలు చెప్పాలని వారి యొక్క అవిటితనాన్ని వారి యొక్క జన్యు లోపాన్ని అవహేళన చేస్తూ మాట్లాడిన విధానాన్ని మరియు మునుముందు ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ఏ అధికారి ఈ రకంగా నోటి దురుసుతో మాట్లాడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని అందరూ సమానులే అని చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కులాలను గాని మతాలను గాని వికలాంగులను గాని అవిటితనాన్ని గాని జన్యు లోపాలను గాని గుర్తించి వారిపై అవహేళన చేస్తూ మాట్లాడిన వారిని కఠినంగా శిక్షిస్తూ వీటికి ఒక ప్రత్యేకమైన జీవోలను ఏర్పాటు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ తరపున డిమాండ్ చేస్తున్నాం వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వికలాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే తెలుగుదేశం పార్టీ వికలాంగుల పట్ల మద్దతుగా ఉండి వారికి క్షమాపణ చెప్పేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

### ఆగస్టు5 లోపు రైతుభీమా చేయించుకోవాలి

### ఏవో హరి ప్రసాద్ బాబు, గీసుగొండ



గీసుగొండ జులై 27 మేజర్ న్యూస్ (సూర్య): గత సంవత్సరం ఆగస్టులో కొత్త పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఆగస్టు5 లోపు రైతు బీమా చేయించుకోవాలని గీసుగొండ మండల వ్యవసాధికారి హరిప్రసాద్ బాబు తెలిపారు.చాలా మంది రైతులు రైతు బీమా చేయించుకోవడం లేదని అన్నారు.28జూన్2024 లోపు పట్టా పాస్ బుక్ పొందిన రైతులు సంబంధిత ఏఈఓ లను కలసి దరఖాస్తులు అందజేయాలని,18 నుండి 59 సంవత్సరాలు కలిగి ఉండి పట్టాదారు పాస్ బుక్ ఉన్న వారు ఆధార్ కార్డు ,నామిని ఆధార్ కార్డు, తీసుకొని ఏఈఓ లను సంప్రదించాలని కోరారు.గీసుగొండ మండలంలో సరైన ఆధారాలు లేక 700 మంది రైతులు రైతు బీమా చేయించుకోవడంలేదని,వారు వెంటనే సరైన ఆధా రా లతో బీమా చేయించుకొవాలని ఏవో హరిప్రసాద్ బాబు సూచించారు.